www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 7 ఆగస్టు 2024 పేజీలు : 6





# ప్రజల ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

2లో..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్):** ప్రజల ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో మండల స్థాయి ప్రజావాణి, బుధవారం పాఠశాల భోజనం, కలెక్టరేట్ లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 90 శాతం ప్రజా సమస్యలు గ్రామ, మండల స్థాయిల్లోనే పరిష్కారం అవుతాయని, మండల అధికారులు చర్యలు చేపట్టకపోవడం, స్పందించకపోవడంతో కలెక్టరేట్ కు వస్తాయన్నారు. పరిపాలనలో ప్రతి స్థాయిలో విధులు, బాధ్యతలు వుంటాయని, ఎవరి విధులు, బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. గత సోమవారం నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు, సమయం, డబ్బు వృధా కాకుండా, మండల తహసీల్దార్ కార్యాలయంలో అర్జీల స్వీకరణ చేస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన ఆర్జీలు వేగంగా పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సోమవారం ప్రజావాణి లో జిల్లా వ్యాప్తంగా 536 అర్జీలు స్వీకరించినట్లు, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 363 అర్జీలు ఉన్నట్లు ఆయన అన్నారు. జిల్లా అధికారులు, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలు, ఏ సమస్యలతో ఉన్నాయో మండలాల వారిగా పరిశీలించి, శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ఉదయం పరిష్కారం అయినవి, కానివి పరిశీలించి, పరిష్కారం, తిరస్కరణ క్వాలిటీగా జరిగింది తనిఖీ చేయాలన్నారు. పరిష్కారంపై పర్యవేక్షణ, సమీక్ష చేయాలని ఆయన తెలిపారు. ప్రతి బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమం జిల్లాలో చేపట్టినట్లు, జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి, పిల్లలతో మధ్యాహ్న భోజనం చేయడం, పాఠశాలలో కనీస మౌళిక వసతులు, విద్యా ప్రమాణాల తనిఖీలు చేయడం జరుగుతున్నట్లు ఆయన అన్నారు. అధికారులు పాఠశాలలో స్టోర్ రూమ్ తనిఖీ చేయాలని, స్టాక్ రిజిష్టర్ ప్రకారం బియ్యం, సామాగ్రి తనిఖీ చేయాలని, నాణ్యతను పరిశీలించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి గురించి తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలల్లో బేధభావాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



# పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా..

# స్వచ్ఛదనం - పచ్చదనం నిర్వహణ

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్
- ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి
- స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై సంబంధిత అధికారులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి సమీక్ష

**పెద్దపల్లి , ప్రతినిధి/అక్షరం న్యూస్:** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ ప్రోగ్రాం ను అధికారులు విజయవంతంగా అమలు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ అమలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 5 న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామాల వారీగా ఇంచార్జిల నియామకం, ప్రత్యేక బృందాల ఏర్పాటు తదితర అంశాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా లిఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూలి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సమర్ధవంతంగా

మిగతా2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్
- ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి
- సుల్తానాబాద్ 30 పడకల ఆసుపత్రి, పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు

2లో.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రభాగాన ఉంచాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి...




**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, ఆగస్ట్ 10 నుండి25 వ తేదీ వరకు గంగారం, కోమట్లగూడెం, కొత్తగూడ, గంధంపల్లి, ముల్కనూరు మరియు బయ్యారం

మిగతా2 లో..

# దేశంలో మోదీది బ్లాక్మెయిల్ రాజకీయం

- కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా ఉండాలి
- ప్రతిపక్షాలను ప్రజలను గౌరవించని వారు ఇళ్లకే పరిమితమయ్యారు
- రౌడీయిజం, అవినీతి, అహంభావం పెరిగితే పతనం తప్పదు
- దేశానికి కమ్యూనిస్టుల అవసరాన్ని అంతా గుర్తిస్తున్నారు
- సిపిఐ జాతీయ కార్యదర్శి: డా.కె నారాయణ




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్ :** కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా విలసిల్లాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ అన్నారు. చుంచుపల్లి మండల సిపిఐ కార్యాల యాన్ని (రజబ్ అలి భవన్)ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఎగురవేశారు. ఇందులో భాగంగా రజబ్ అలి భవన్ కార్యదర్శి కార్యాలయన్ని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, చంద్ర సత్యం సమావేశ మందిరాన్ని ఏఐటియూసి

మిగతా2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -06 అక్షరం న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే అత్యధికంగా ప్రతి వాళ్ళు జరిగేలా చూడాలని కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు మంగళవారం కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి, పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లిలోని డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షల అంశాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా లికుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయని, వీటి పై వైద్య అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని, జిల్లా స్థాయి ఆసుపత్రి అందుబాటులో ఉన్నందున క్రిటికల్ ప్రసవాల కేసులకు సైతం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా ఇక్కడ చికిత్స అందించాలని సంచాలకులు సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందజేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ నుంచి రిఫరల్స్ తగ్గిపోవాలని సంచాలకులు సూచించారు. ఆస్పత్రిలో అందుతున్న ఇతర వైద్య సేవలు వివరాలను తెలుసుకున్న సంచాలకులు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. డయాగ్నస్టిక్ హబ్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, రోగులకు చేస్తున్న ప్రతి పరీక్ష వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.

అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో సంచాలకులు మొక్కలు నాటారు.

ఈ పర్యటనలో కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ సునీత, డాక్టర్ సతీష్, డాక్టర్ రాజు ,డాక్టర్ తనూజ ,డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా..స్వచ్ఛదనం - పచ్చదనం నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో నియమించిన ప్రత్యేక బృందాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు బియ్యం, భోజనం నాణ్యతను పరిశీలించాలన్నారు. కలెక్టరేట్ గేటువద్ద బస్ స్టాప్ పనులు జరుగుతున్నట్లు, ప్రతి బస్ కలెక్టరేట్ వద్ద ఆగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. త్రాగునీటికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్ లో మందులతో డిస్పెన్సరీ ని, ఉమెన్ బ్రీస్ట్ ఫీడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. బ్యాంక్ అన్ని సదుపాయాలతో 15 రోజుల్లో ప్రారంభం చేయనున్నట్లు, క్యాంటీన్ వారం రోజుల్లో తెరవనున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బందికి సౌకర్యాల కల్పన చేసి, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రభాగాన ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగే బోధ వ్యాధి నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చూడాలని ప్రోగ్రాం అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రతి నెలలో జరిగే ఆశా మీటింగ్లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్యక్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం లో భాగంగా అందరినీ ఫాలోఅప్ చేసి మందులు వాడేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళిధర, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డాక్టర్ జాదవ్, డిపిఎంఓ రవీందర్, సూపరింటెండెంట్, వాహిద్ అలీ, వాణి, రాజు, గోవర్ధన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మోదీది బ్లాక్మెయిల్ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియ్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ రజబ్ అలీ కాలం నాటి రాజకీయాలకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉందని, పవిత్రమైన రాజకీయాలు నేడు అపహాస్యం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో నరేంద్రమోడి బ్లాక్మెయిల్ రాజకీయాలకు తెరలేపారని, బెదిరింపులకు పాల్పడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. మొన్న ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ప్రగల్బాలు పలికిన బిజేపికి కేవలం 240సీట్లే వచ్చాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంఖ్యా బలం లేకున్నప్పటికీ ఏపిలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబుతో, బిహార్లో సమాజ్వాది పార్టీ నితీష్ కుమార్తో జతకట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దేశ చరిత్రలో నరేంద్రమోడి అతి తక్కువ ఓట్లతో గెలిచిన రెండో ప్రధానిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారని యద్దేవా చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వారికే అనుకూలంగా ఉందని, అంబాని, అదానీలకు కావాల్సిన రీతిలో పద్దును తీర్చి దిద్దారని, సంపన్న వర్గాల వ్యాపారవేత్తలకు జిఎస్టి 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించి, పేదలు వాడుకునే చెప్పులపై ఉండే 5 శాతం జిఎస్టిని 18 శాతానికి పెంచారని మండిపడ్డారు. ఇది ముమ్మారిటకీ పెద్దల పద్దే అని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం పవిత్రమైన పార్లమెంట్ సాక్షిగా అన్ని అబద్ధాలే చెబుతున్నారని మండిపడ్డారు. రౌడీయిజం, అవినీతి, అహంభావం పెరిగిపోతే రాజకీయ పతనం తప్పదని, తెలంగాణ, ఏపిల్లో అచ్చం ఆదే జరిగిందన్నారు. తమకు ఎదురేలేదని, ప్రతిపక్షాలను గౌరవించకుండా తూలనాడిన కేసిఆర్, జగన్ను ప్రజలు ఇంటికి పంపారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీకి అడుగుపెట్టకుండా కేసిఆర్ చేస్తే ఇప్పుడు సీన్ తిరగబడి కేసిఆర్ ఓ మూలకు కూర్చునే పరిస్థితి వచ్చిందన్నారు. సిపిఐకి కొత్తగూడెం అసెంబ్లీ సీటు కావాలని అడిగితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం నుండి పోటీ చేసి గెలిస్తే తనముఖం చూస్తు ఉండలేనని సీటు, ఇవ్వలేనని తేల్చి చెప్పారని, కానీ ఇప్పుడు కేసిఆర్ ముఖమే కనబడకుండా పోతోందని అన్నారు. ప్రతిపక్షాలను అగౌరవ పరిచే సాంప్రదాయాన్ని మానుకోవాలని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పిదాన్ని చేస్తోందని, తీరుమార్చుకోవాలని సూచించారు. పదవులు ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజా తీర్పుకు ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందే అని చెప్పారు. ఎలాంటి పదవులు లేకున్నా కమ్యూనిస్టులు నిత్యం ప్రజలతోనే ఉంటారని చెప్పారు. దేశంలో నానాటికీ పెరిగిపోతున్న విపత్కర పరిస్థితులను చూస్తున్న ప్రజలు ఇప్పుడిప్పుడే కమ్యూనిస్టుల ఆవసరాన్ని గుర్తిస్తున్నారని, పవిత్రమైన రాజకీయ వ్యవస్థను కాపాడుకునేందుకు కమ్యూనిస్టులుగా పోరాటాలను మరింత పదునుపెట్టాలన్నారు.

### పదవుల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యం ఎమ్మెల్యే :కూనంనేని

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల పాటు ఈప్రాంతం కమ్యూనిస్టుల కంచుకోటని, తాను కొత్తగూడెం వచ్చిన తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు ఈ ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీని అండదండగా ఉన్నారని తెలిపారు. ఎన్నో పోరాటాలు, నిర్భంధాలు, జైళ్లు, అనిచివేతలను తట్టుకుని నిలబడ్డామని, మొదట్లోఈ కార్యాలయాన్ని రేకుల షెడ్లో ఏర్పాటు చేసుకుని, ఇప్పుడు సరికొత్త హంగులతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, భవోద్వేగాన్ని కలిగిస్తోందన్నారు. కొత్తగూడెం నియోజవర్గంలోని ప్రతీ అభివృద్ధిలో సిపిఐ కృషి ఉందని, ఇప్పుడు మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందని, కనీవినీ ఎరుగని రీతిలో శాశ్వత అభివృద్ధికి బాటలు వేసుకుందామని, అందుకు అడుగులు కూడా పడ్డాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే పార్టీల మనుగడ శాశ్వతమని, తమకు పదవుల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యమని కూనంనేని స్పష్టం చేశారు. సిపిఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శీతారామయ్య, కే రాజ్కుమార్లు సభలో మాట్లాడారు. సిహెచ్ మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, పూర్ణచంద్రరావు, ఏ సాయిబాబు, బి కేశవరావు, కంజర్ల జమలయ్య, భానోత్ గోవింద్, పోలమూరి శ్రీనివాస్, వి. పద్మజ, కే రత్నకుమారి, ఉదయ్ భాస్కర్, ధనలక్ష్మి, గెద్దాడి నగేష్, దీటి లక్ష్మీ పతి, బండి నాగేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, సుధాకర్, ఫహీమ్, చంద్ర పూర్ణ, చంద్ర మధు, విజయలక్ష్మీ, వివిధ పార్టీల నాయకులూ ఎంవి చౌదరి, నాగసీతారాములు, కనగాల అనంతరాములు, పౌలు, కూసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.






### వాయనాడ్ వరద బాధితులకు రూ.60వేల నగదు చెక్కును అందించిన ఎమ్మెల్యే కూనంనేని

వరదలు ముంచెత్తడంతో సర్వస్వం కోల్పోయిన కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ వరద బాధితులకు జిల్లాలోని పలు మండలాల్లో సేకరించిన వరద సహాయక నిధిని మంగళవారం సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అందించారు. మొదటి దఫా సేకరించిన రూ.60వేల చెక్కును అందించినట్లు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు నిధి వసూలు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానం

- సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సిబ్బంది తో కలిసి మంగళవారం సెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని గుర్తు చేశారు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని గుర్తు చేశారు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఎడి మహేందర్, ఏ ఈ విష్ణు తేజ,సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అవునూర్ పాఠశాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ ):** తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను అవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.జయశంకర్ సార్ చిత్రపటానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ మాట్లాడుతూప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్‌సార్ చేసిన నిరంతర కృషిని, సేవలను తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరిచిపోదని,తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచి ఉంటారన్నారు. కొత్త పెల్లి జయశంకర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ ఉపాధ్యాయినీఉపాధ్యాయులు శారద, పర్శరాములు, లక్ష్మీనారాయణ, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, కవిత, పద్మలత, మనోహర్, దీప్తి, టీ . కవిత ప్రభాకర్, శ్రీలత, అనిల్ గౌడ్, అనురాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జనగామ శరత్ రావు









**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో మంగళవారం పలు బాధిత,మృతుల కుటుంబాలను ముస్తాబాద్ తాజా మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు పరామర్శించారు. మండల కేంద్రం లో బీ ఆర్ ఎస్ సీనియర్ నా యకులు ముక్క మల్లయ్య చిన్న కుమారుడు కృష్ణ గత 4 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం తో ముక్క మల్లయ్య ని వారికుటుంబసభ్యులను పరామర్శించారు.ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం ముస్తాబాద్ లోనే గుండెల్లి రాములు గౌడ్ మాతృ మూర్తి 3 రోజుల క్రితం మృతి చెందడం తో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికీ ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందిన పిట్ల రాజలక్ష్మి కుటుంబం ను బట్టోని తాళ్ల లోని వారి ఇంటికి వెళ్లి పరమర్శించారు. జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబం కు సంతాపం తెలిపారు అక్కడి నుండి బీ ఆర్ ఎస్ పార్టీ గోపాల్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అనారోగ్యం తో జగ్గ నరేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసు కొని నరేష్ ను పరమర్శించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు వీరితో పాటు బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి,శీలం స్వామి,శ్రీనివాస్, వెంకటేష్ తజా మాజీ ఉప సర్పంచ్ మహేష్ ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపు రావు ,రేగుల నర్సయ్య ,కట్ట రవి ,కట్ట దేవయ్య, అంతగిరి కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## జయ శంకర్ జయంతి సందర్భంగా వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు



**రాజన్నసిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం బంధనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర సాధనకు కర్త ఆచార్య జయశంకర్ గారేనని, ఆయన చూపిన బాటలో నడిచిన తెలంగాణ ఉద్యమ ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని ఆయనకు మనమంతా రుణపడి ఉండాలని వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ ఎంతో గొప్ప మేధావి అని ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు ఆచార్య జయశంకర్ గారి జీవిత విశేషాలను వివరించారు .ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వేణుగోపాల్ చారి, సత్యనారాయణ రావు, స్వరూప, అనిత, రమణ, రవీందర్ రెడ్డి, బాలకిషన్,శారద దేవి, రాములు, శ్రీనివాస్, పర్శ రాములు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయుశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం



**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 06(అక్షరం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ 97 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఓదెల. మండల కేంద్రంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త విశ్వకర్మ ముద్దుబిడ్డ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 97 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. అనంతరం జిల్లా నాయకులు నాగవె ల్లి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని అన్నారు. రాష్ట్రం కోసం మలి దశ ఉద్యమంలో విశ్వకర్మ శ్రీకాంత్ చారి బలిదానం చేసుకున్నాడు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రత్యేకంగా జయంతి కోసం పులిహోర ప్యాకెట్లు వివేకానంద విద్యాలయం విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వర్. గ్రామ అధ్యక్షులు నూరి సత్యనారాయణ. ఉపాధ్యక్షులు నాగల మల్యాల రమేష్ చారి. కోశాధికారి లక్ష్మణాచారి. ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకటేశ్వర్లు. నాగవె ల్లి సంతోష్. నూతి శంకర్ . పోలోజు రమేష్. నూతి శ్రీనివాస్ ప్రతాప్. సత్యం. శంకరయ్య. రమేష్ .బ్రాహ్మండ్లపల్లి భీమయ్య. ఎర్రోజు నారాయణ . వెలిషోజు రవీంద్ర చారి. శ్రీధర్. కొండపాక నరసింహ చారి. వరుణ్ .వెలిసోజు బ్రహ్మచారి శంకరాచారి. శ్రీనివాస చారి. తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసిన ఏసీపీ, ఇన్స్పెక్టర్లకు డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు



**జ్యోతి నగర్ ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** హైదరాబాదులో రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నటువంటి గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ గతంలో వీరు పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసులలో విచారణ జరిపి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించి త్వరితగతిన కేసును పూర్తి సాక్షాధారాలతో గౌరవ కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి గౌరవ శ్రీ జితేందర్ ఐపిఎస్., చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది.

**కేసులకు సంబంధించిన వివరాలు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేస్తున్న ఎం.రమేష్ గారు గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఇన్స్పెక్టర్గా 2019 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో %జతీ అశీ 293/19 బ/ం 302 శ్రీజూఎ% సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం గౌరవ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

- మంచిర్యాల జోన్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కె శశిధర్ రెడ్డి గారు గతంలో కరీంనగర్ కమీషనర్ పరిధి %వీణ% పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో 1) %జతీ అశీ 287/22 బ:ం 302 శ్రీజూఎ% సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి
- మంచిర్యాల జోన్ శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మోహన్ గారు 2020 సంవత్సరంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో %జతీ అశీ 153/20 బ/ం 302శ్రీజూఎ% సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి
- మంచిర్యాల జూన్ మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ గారు 2018 సంవత్సరంలో నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో %జతీ అశీ 82/18 బ/ం 302 శ్రీజూఎ% సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం గౌరవ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**-గాయత్రి కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుక**

**-అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 06 అక్షరం న్యూస్:** గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ జి.వి శ్యాం ప్రసాద్ లాల్ మరియు పెద్దపల్లి జిల్లా తెలంగాణ రచయితల సంఘం ప్రెసిడెంట్ జిగురు రవీందర్ మరియు జనరల్ సెక్యూరిటీ జినుకల వెంకటేష్ కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను విద్యార్థి దశ నుంచి వాటిపై పోరాటం చేశారని 1952 ముల్కీ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకించిన దేశాలి అని మలిదశలో తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రలు గూర్చి తెలంగాణ ప్రముఖ సిద్ధాంతకర్త అని అన్నారు ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని మన తెలంగాణ జాతిపిత అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు అదేవిధంగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని ప్రతి విద్యార్థి రోజు ఒక గంట మంచి పుస్తకాన్ని పఠనం చేయడం కవిత్వం రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కష్టపడే లక్షణాలు అలవాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన రాష్ట్రంలో నియామకాలు 90% తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు వస్తున్నాయని కాబట్టి విద్యార్థులు కష్టపడి అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు ఈ కార్ర్యమంలో భాగంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

- DMHO **ప్రమీల**
- **అందుబాటులో ఉండాలి ఆశా వర్కర్స్**
- **ప్రతి ఒక్క సమయపాలన పాటించాలి**



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఆగస్టు6:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్వో ప్రమీల ఆకస్మిక తనికి చేశారు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో కొన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం లేదని ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలను గుర్తించి డెలివరీ సమయం ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించాలని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు .

ఈ సమావేశంలో డాక్టర్ శివ హెచ్ ఇ గీత సువర్ శ్రీనివాస్ ఏఎన్ఎం. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మృతుడి నేత్రాలు దానం



**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 06(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన అయినా కొమురయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మచార మృతుని గృహానికి చేరుకొని నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు అనంతరం ఎల్విపి డాక్టర్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంకు పంపించారు. .ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య దేవేంద్ర , కుమారులు కోడండ్లు భారత్, శైలజ..అనీల్,కావేరి లకు , సహకరించిన మడక మాజీ సర్పంచ్ మేడగోని కొమురయ్య,సాగల జగదీశ్ దాసరి.శంకర్ లకు, ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం , అల్లం.సతీష్ ,క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు,మేరుగు సారంగం .అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, పృథ్వీరాజ్,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ సాధనలో అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 06 అక్షరం న్యూస్:**తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ సాదనలో అహర్నిశలు కృషి చేసి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని ఆర్జీ 3 జిఎం ఎన్ సుధాకర్ రావు అన్నారు. మంగళ వారం జీ.ఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన తెలంగాణ సమరయోధుడు, తెలంగాణ సిద్ధాంతకర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకల్లో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ కవి, రచయిత, అధ్యాపకునిగానే కాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం విశాలాంధ్రకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టాడని, వివిధ దశలలో కొనసాగిన తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ సాదనలో అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, భవిష్యత్తు తెలంగాణలో అభివృద్ధి చాలా శ్రీఘంగా జరుగుతుందనేవారని, రాష్ట్ర అభివృద్ధికి యువత ముందుండాలని వారు అనేవారని, వారి జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని మనకు కేటాయించిన లక్ష్యాలను సాధిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడుతూ తద్వారా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామ చంద్రరెడ్డి, ఎస్ వో టూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, ఐఎన్టియుసి ప్రతినిధి రవికుమార్, అధికారులు కె.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్ రెడ్డి, డి.జనార్దన రెడ్డి, బి.వి.సత్య నారాయణ, ఈ. నాగేశ్వర్ రావు, రాజేంద్ర ప్రసాద్, ఈ.లక్ష్మీ నారాయణతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గొప్ప ఆలోచనతో స్వచ్ఛదనం పచ్చదనం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 06/ అక్షరం న్యూస్ :** ప్రభుత్వం గొప్ప ఆలోచనతో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ అన్నారు. మంగళ వారం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ బాబామ్మ కాలనీలో వాటర్ క్లోరినేషన్ టెస్ట్ చేసి టాబ్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతా యని వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బీ.శరత్ చంద్ర, కార్పొరేటర్లు, పలు పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 6, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకరని, ఆయన సేవలు మరువలేనివని అన్నారు.ప్రతి సంవత్సరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పోలీసులు...



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు6/అక్షరం న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలం,ఇందిరానగర్ కాలనీకి చెందిన బైక్ మెకానిక్ వల్లపుదాసు యుగేందర్ నిరుపేద కుటుంబం యొక్క స్థితిగతులు తెలుకున్న గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రవికుమార్ మరియు గార్ల ఎస్సై ఎన్. జీనత్ కుమార్ లు సమాజ సేవలో తమ వంతుగా మృతుని భార్య ధనలక్ష్మి కు రు.10,000 (పదివేల రూపాయలు ) ఆర్థిక సహాయంతో పాటుగా 50 కేజీ ల బియ్యం మరియు ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలిచారు.

## మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు ప్రశ్నార్థకం

**- ఏసిపి గజ్జి కృష్ణ**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 6 అక్షరం న్యూస్:** మాదకద్రవ్యాలకు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అధోగతి పాలు అవుతాయని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. స్థానిక డిసెంట్ ఫంక్షన్ హాల్ నందు పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి. కృష్ణ పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మాదకద్రవ్యాల/గంజాయి వల్ల జరిగే అనర్థాలను తెలియపరచి, వారితో గంజాయిని సేవించవద్దని ప్రతిజ్ఞ చెపించడం జరిగింది. మరియు కాలేజ్ లో ఎవరైనా ర్యాగింగ్, ఈవిటిసింగ్, గంజాయి త్రాగడానికి అలవాటుపడినా అట్టి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియపరిచే ఉద్దేశంతో పోలీస్– పిర్యాదు బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది మరియు పిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ మరియు ఎస్ ఐ, లక్ష్మణ్ రావు పాల్గొనడం జరిగింది.

# మహనీయుల ఆశయాలతోనే ముందుకు సాగుదాం

**- జయశంకర్ జయంతి గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఉద్యమకారులు**

**- ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 06 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి మరియు ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని పుట్టుక నీది చావు నీది బతుకంతా తెలంగాణది అని ఎలుగెత్తి చాటి వేలాది మంది ఉద్యమకారులను చైతన్యపరిచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా చేశారని తెలంగాణ తొలి మాలి దశ ఉద్యమంలో వారి పాత్ర కీలకమని అన్నారు ప్రజానౌక గద్దర్ పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణ మా అని నినదించిన ఉద్యమ గొంతుక జనగళంగా నిలిచి వ్యక్తి గద్దర్ అని కొనియాడారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులందరికీ న్యాయం జరగాలని వారికి సంక్షేమం అందాలని అనేక రకాలుగా శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మరియు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషి చేయాలని కోరారు వారి నాయకత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నామని ఉద్యమకారులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ చిలువేరు సుధాకర్ లలిత ఠాగూర్ గొట్టపర్తి వెంకటక్క బుర్ర ధనుంజయ్ కంకట్ శ్రీనివాస్ పత్తిపాక తిరుపతిరెడ్డి కే సాగర్ రెడ్డి పొసాని శ్రీనివాస్ యాదవ్ దాసరి రామస్వామి మద్దెల పోషాలు ఎల్లయ్య గట్టు రామ్ దామ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 6, అక్షరం న్యూస్:** శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసినా డిగ్రీ రెండు,నాలుగు,ఆరు సెమిస్టర్ ఫలితాలలో సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పోసాని సంగీత కళాశాల టాపర్ గా నిలిచారు.మడ్లపల్లి రవళి, బూతగడ్డ రమ్య, ఏడుమేకల మనుష,మేకల వైష్ణవి బుర్ర అభినయ,నిట్టూరు నిత్యశ్రీ సలిగంటి ప్రియాంక, తమ్మిశెట్టి రమాదేవి,వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ తో ర్యాంకులు సాధించారని ప్రకటనలోపేర్కొన్నారు.వీరందరికీ మంగళవారం కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదువుతూ రాబోవు పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జెన్కోలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**- జెన్కో డైరెక్టర్ కు వినతిపత్రం అందించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఆగస్టు.06/ అక్షరం న్యూస్:** ఈపీఎఫ్ టు జిపిఎఫ్ , ఆర్టిజన్ ఉద్యోగుల పదోన్నతులు,వివిధ జనరేటింగ్ స్టేషన్ల, హైడల్ స్టేషన్ల నందు శాంక్షన్ పోస్టులు, తదితర అంశాలను అమలుచేయాలని తెలంగాణ జెన్కో డైరెక్టర్ (హెచ్ఆర్) అజయ్ ను కలసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇందులో ముఖ్యంగా తెలంగాణ జెన్కో డిపెండెంట్ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఈ నెలలో ఉద్యోగ ఉత్తర్వులు అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి ఆర్డర్లు అందజేయాలని, యాదాద్రి ఉద్యోగుల ట్రాన్స్ఫర్ విషయంలో ఫోర్మెన్ ఉద్యోగులను విల్లింగ్ నెస్ ద్వారా కేటిపిఎస్,సి.ఈ. టిడి ,బిటిపిఎస్ ప్రాంతాలకు పంపి న్యాయం చేయాలని , ఆగస్టు మాసంలో 2 యూనిట్స్ సింకార్నైజ్ కాబోతున్నాయని ,సీనియర్ ఉద్యోగులు, వైద్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగుల విషయంలో ఆలోచన చేయాలని, ఆఫీసు సబార్డినేట్ నుండి జేపీఏ కన్వర్షన్, జేపీఏ/పిఏ కేడర్ నుండి జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కన్వర్షన్ కూడా పెండింగ్లో ఉన్నాయని, ఓ అండ్ ఎం కార్మికులకు , ఉద్యోగులకు పదోన్నతలకు సంబంధించి డిపిసి లు కూడా చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని వివరించగా స్పందించిన డైరెక్టర్ త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని, జేపీఏ/పిఏ క్యాడర్ నుంచి జూనియర్ అసిస్టెంట్ పదోన్నతుల కొరకు అతి త్వరలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి ప్రమోషన్ కల్పిస్తామని తెలిపినారు . వివిధ కారణాలతో కేటిపిఎస్ నుంచి వివిధ జనరేటింగ్ స్టేషన్ లకు ట్రాన్స్ఫర్ కాబడిన ఆర్టిజన్స్ ను తిరిగి కేటిపిఎస్ కాంప్లెక్స్ కు బదిలీ చేయమని అడుగగా అతి త్వరలో తగు నిర్ణయాలు గైకొంటామని తెలిపినారు. ఈ పీఎఫ్ టు జిపిఎఫ్ ,ఆర్టిజన్ ఉద్యోగుల పదోన్నతులు, వివిధ జనరేటింగ్ స్టేషన్ల , హైడల్ స్టేషన్ల నందు శాంక్షన్ పోస్టులు, తదితర అంశాలను ప్రస్తావించగా సీఎండి తో చర్చించాలని తెలియపరిచారు. ఈ చర్చలలో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు కోడూరి ప్రకాష్ , చారుగుండ్ల రమేష్ , కరెంటు రావు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణ ప్రత్యేక కేర్ యూనిట్ ప్రతిపాదనలు సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- వైద్యులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి**
**- మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరుపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -06 అక్షరం న్యూస్:** జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవ జాత శిశువుల సంరక్షణ ప్రత్యేక కేర్ యూనిట్ ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు . మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి లోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువుల కోసం ప్రత్యేక కేర్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, డ్యూటీ పీరియడ్లో వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, విధులకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి పరిసరాలలోనే నివాసం ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ లేని లోటు తీరనిది

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళు లర్పించిన డిఎం.హెచ్.ఓ :డా ఎల్.భాస్కర్**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఆగస్టు.06/ అక్షరం న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ లేని లోటు తిరనిధని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డిఎం.హెచ్.కె డా భాస్కర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది బలిదానాలు వారి త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఇందులో ప్రధాన పాత్ర తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ దే నని గుర్తు చేశారు. తెలంగాణ సబ్బండ ఉద్యోగుల సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెళ్ళుబికిన ఉద్యమం ప్రజా నాయకులు, ఉద్యమకారులు వారి యొక్క ప్రాణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించుకున్న తరుణంలో, మనందరి మధ్యలో సిద్ధాంత తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ లేని లోటు కనబడుతుందని, భవిష్యత్తులో కూడా త్యాగాలను ఆయన అనుభవాలను నేర్చుకుని పునికి పుచ్చుకొని ముందు ముందు భావితరాలకు అందించాలని తపనతో మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ మధువన్, డిప్యూటీ డెమో ఎండి ఫయాజుద్దీన్, ఆఫీస్ సూపర్డెంట్ సుదర్శన్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితగా జయశంకర్ సార్‌ను ప్రకటించాలి

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ , ప్రజా గాయకుడు గద్దర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ , తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన సుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎంతో సహకరించారని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించారు . ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉద్యమాలకు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , డోకూపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , కొప్పెర జానకి రాములు , బచ్చల పద్మచారి , అడప ప్రవీణ్ కుమార్ , గజ్జి సుధాకర్ , లింగన బోయిన సతీష్ , బత్తిని మధు గౌడ్ , పమ్మి రవి , చెరుకుపల్లి నాగేశ్వరావు , పెల్లూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు , బెల్లంకొండ నాగేశ్వరావు , దరిపల్లి వీరబాబు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , తీగల రాము , రెడ్డి బోయిన వరలక్ష్మి , రచ్చ రామారావు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , కృష్ణవేణి , పద్మ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10,11న కవిత్వం, పాటపై నాగర్ కర్నూల్‌లో సదస్సు



**నాగర్ కర్నూల్ ఆగష్టు 6 (అక్షరం న్యూస్ ):** నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త అద్వర్యంలోనాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 10,11,తేది శని, ఆదివారం రోజులలో కవిత్వం, పాటపై రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అద్యక్ష కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య,వహీద్ ఖాన్ లు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈరెండు రోజుల సదస్సుకు ముఖ్యఅతిథులుగా శాసనమండలి సభ్యులు కవి గాయకుడు దేశపతి శ్రీనివాస్, ప్రసిద్ధకవి విమర్శకులు సీతారాం,కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్,కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫేసర్ పెబ్బేటి మల్లికార్జున్, ప్రముఖ కవులు నాగవరం బాల్ రాం భీంపల్లి శ్రీకాంత్ లు కవిత్వం పాట అంశాలపై ప్రసంగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా కవులు,గాయకులు రచయితలు,విద్యార్థులు సాహిత్య అభిమానులు పాల్గోని విజయవంతం చయాలని కోరారు.

## దళిత మహిళపై పోలీసుల దాడి హేయమైన చర్య



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 06(అక్షరం న్యూస్):** షాద్ నగర్ లో దొంగతనం నెపంతో పోలీసులు దళిత కులానికి చెందిన సునీతమ్మను, వారి కుటుంబ సభ్యులను అకారణంగా, విచక్షణా రహితంగా కొట్టడం అత్యంత హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ధ్వజమెత్తారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. దళిత మహిళపై దాడి అగ్రకుల రాజ్య ప్రభుత్వ పరిపాలన విధానానికి పరాకాష్ట అన్నారు. దాడికి పాల్పడ్డ పోలీస్ అధికారి రామ్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో దళితులపై నేరెళ్ల ఘటన మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం పోలీస్ రాజ్యాన్ని అమలు చేస్తుందని మండిపడ్డారు. కొత్త నేర చట్టాలను ఆసరాగా చేసుకొని, అకారణంగా కేసు నమోదు చేసి జుడిషియల్ రిమాండ్ చేయకుండా దాడికి పాల్పడటం పోలీస్ ఉన్నతాధికా రులకు తెలియదా అని ప్రశ్నించారు. దళితులపై జరిగే దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యంతో పాటు ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 6:** స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ సత్తా చాటడానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సీపీఐ మండల స్థాయి సమావేశాని సురుగు రమేష్ అధ్యక్షతవహించగా, ఆదిసాయన్న హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సిపీఐ సత్తా చాటి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి, ముప్పిడి ఎల్లయ్య, శాగ అయిలయ్య, ఉప్పలయ్య, బాల్నే ఉదయ్, నర్సిరెడ్డి, బిర్రు నాగేష్, ఉడుమ జయమ్మ, సాంబరాజు, అంజయ్య, సోమయ్య, తూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- స్వచ్ఛదనం - పచ్చదనంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**







**నాగర్ కర్నూల్ ఆగష్టు 6(అక్షరం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు అన్నారు. జిల్లా కేంద్రాల్లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...మనం నాటే ముక్కలు భవిష్యత్తులో రాబోయే తరానికి ఊపిరిని ఇస్తాయి అన్నారు. కరోనా లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఆక్సిజన్ ప్రాధాన్యత ఎంతో తెలిసి వచ్చింది అన్నారు. కనుక ప్రతి ఒక్కరు పుట్టిన రోజులు, పెళ్లి వేడుకలు, ఇతర శుభకార్యాల్లో మొక్కలు నాటడం హాబీగా మార్చుకోవాలన్నారు. ఇక పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి చెత్త తీసి బయట పారవేస్తే మాకేం అనుకోవద్దన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో దోమలు, ఈగలు లాంటి కీటకాలు పెరిగి డెంగ్యూ, మలేరియాలాంటి అనారోగ్యాలు వస్తాయన్నారు. కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటుగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత కరెంటు, రైతు రుణమాఫీలాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలో కొత్తగా రేషన్ కార్డులు, పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కల్పన, కమీషనర్ నరేశ్ బాబు, కౌన్సిలర్లు కొత్త శ్రీను, నిజాం, జక్కా రాజు, సునేంద్ర తదితరులు పాల్గొన్నారు.